

నిఘా నీడలో రైజ్ కళాశాలలోని కౌంటింగ్ సెంటర్



కౌంటింగ్ ఏర్పాట్లపై సూచనలిస్తున్న కలెక్టర్



కౌంటింగ్ సిబ్బందితో మాట్లాడుతూ..

లెక్క తేలింది

సార్వత్రిక ఎన్నికల లెక్కింపు ఉత్కంఠగా సాగింది. ఒంగోలు సమీపంలోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఉదయం 8 గంగలకు కౌంటింగ్ ప్రారంభం కాగా.. దానికంటే ముందు నుంచే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ నేతలు.. కార్యకర్తలు భారీగా తరలి రావడంతో కౌంటింగ్ సెంటర్ పరిసర ప్రాంతాలు వాహనాలతో నిండిపోయింది.



ఏమాత్రం అశ్రద్ధ వద్దు..



ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అధికారులు, ఏజెంట్లు



జాగ్రత్తగా లెక్కించండి సార్..



అంతా బాగానే ఉందిలే..



ఈవీఎంలను పరిశీలిస్తున్న సిబ్బంది



భారీగా పోలీసుల మోహరింపు



హైవే క్లోజ్..

ప్రయాణికులు తికమక!

- మార్కాపురం రైల్వేస్టేషన్‌లో డిస్‌ప్లే బోర్డులు నిల్
- రైళ్లు ఏ ప్లాట్‌ఫాం మీద ఆగుతాయో తెలియదు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు



ప్లాట్‌ఫాంపై డిస్‌ప్లే లేని మార్కాపురం రోడ్ రైల్వేస్టేషన్

మార్కాపురం: మార్కాపురం రోడ్ రైల్వేస్టేషన్‌లో రైళ్ల రాకపోకలు సూచించే సమాచార బోర్డులు ప్లాట్ ఫాంలపై లేకపోవడంతో రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులు, జనరల్ బోగీలో ప్రయాణాలు చేయాలనుకునేవారు బోగీలు ఎక్కడ ఉంటాయో తెలియక అవస్థలు పడుతున్నారు. మార్కాపురం రైల్వేస్టేషన్ మీదుగా రోజూ రేపల్లె–మార్కాపూర్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(గరీబ్‌రథ్), సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం సూప ర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు–డోన్ ఎక్స్‌ప్రెస్, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం–హుబ్లీ ఎక్స్‌ప్రెస్, గుంటూరు–తిరుపతి ఎక్స్‌ప్రెస్, కాచీగూడ, కొండ వీడు ఎక్స్‌ప్రెస్, వాస్కోడీగామా–అమరావతి, హుబ్లీ–అమరావతి ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు సాగి స్తుంటాయి. మార్కాపురం ప్రాంతానికి చెందిన పలువురు ప్రయాణికులు వ్యాపార నిమిత్తం, వైద్య సేవల కోసం అటు గుంటూరు, విజయవాడ, ఇటు నంద్యాల, కర్నూల్‌కు వెళ్తుంటారు. రిజర్వేషన్ చేయించుకున్నవారు ప్లాట్‌ఫాంపైకి వచ్చి తమ రిజ ర్వేషన్ కోచ్ ఎక్కడో తెలియక చాలా అవస్థలు పడుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ రైల్వేస్టేషన్ రోడ్‌లో చాలా దూరంలో ఆగుతున్నాయి. దీంతో ఏ కోచ్ ఎక్కడ ఉంటుందో తెలియక రైలు ఆగిన సమయం లో ప్రయాణికులు పిల్లా పాపలతో లగేజీ మోసు కుంటూ పరిగెత్తుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవు తోంది. ఈ క్రమంలో పలువురు రైలుకు ప్లాట్‌ఫాం కు మధ్య పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రైలును చాలా దూరం తీసుకెళ్లి ఆపడం తో బీ1, బీ2, బీ3, బీ4 కోచ్‌ల కోసం ప్రయాణికులు వెతుక్కుని వెళ్లాల్సి వస్తోంది. రైలు కేవలం 2 నిమి షాల వ్యవధి మాత్రమే ఉండటంతో కోచ్ ఎక్కడో కనుగొనేలోపే రైలు బయలుదేరుతోంది. దీంతో రిజర్వేషన్ చేయించుకున్నా కూడా రైలెక్కి గమ్య స్థానానికి చేరలేక పోతున్నారు.

శ్రీశైలం ప్రయాణికులకూ తిప్పలు

ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావ రి, విజయవాడ, గుంటూరు జిల్లాల నుంచి శ్రీశైల మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు రైళ్లలో వచ్చే యాత్రికులు మార్కాపురం రోడ్ స్టేషన్‌లోనే దిగుతారు. మళ్లీ తిరుగు ప్రయాణంలో రైల్లోనే వెళ్తుంటారు. డిస్‌ప్లే బోర్డులు లేకపోవడంతో ప్రయాణికులంతా ఇబ్బంది పడుతున్నారు. ఏటా ఈ రైల్వేస్టేషన్ నుంచి దక్షిణ మధ్య రైల్వేకు సుమారు 5 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తు న్నప్పటికీ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు



హెచ్చరికలు చేస్తున్న సీఐ సుబ్బారావు



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ

కురిచేడు: ఎన్నికల ఫలితాల సందర్భంగా మండ లంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా ముందస్తుగా పటిష్ట చర్యలను సీఐ సూరేపల్లి సుబ్బారావు తీసుకున్నారు. సోమవారం సాయంత్రం నుంచి షాపులను మూసివేయించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ర్యాలీలు, ఊరేగింపులు, బాణసంచా పేల్చటం లాంటి వాటిని నిషేధించారు. మంగళవారం సాయంత్రం వరకు షాపులు తెరుచుకోలేదు. ప్రజలు కూడా బయటకు రాకుండా ఇళ్లకే పరిమి తమయ్యారు.

భారీ బందోబస్తు నడుమ ప్రశాంతంగా దర్శి

దర్శి: ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా దర్శి పట్టణంలో డీఎస్పీ అశోక్‌వర్ధన్ ఆధ్వర్యంలో భారీ బందో బస్తును చేపట్టారు. పట్టణంలో 144 సెక్షన్ పెట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిత్యం పోలీసులు వీధుల్లో సంచ రిస్తూ దుకాణాలు మూసి వేయించారు. ఎలాంటి అల్లరి మూకలు వీధుల్లో లేకుండా నివాసాల్లో నుంచి బయటకు రాకుండా ఆంక్షలు విధించారు. దీంతో పట్టణంలోని వీధులు నిర్మానుష్యంగా మారాయి. దుకాణాలు మూసి వేయడంతో జన సంచారం తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎటువంటి అల్లర్లు లేకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. లెక్కింపు పూర్తి అయ్యే వరకు బం దోబస్తు కొనసాగింది.



ముండ్లమూరులో మాట్లాడుతున్న డీఎస్పీ అశోకవర్ధన్

కౌంటింగ్ సందర్భంగా పటిష్ట బందోబస్తు

ముండ్లమూరు: ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టి నట్టు దర్శి డీఎస్పీ అశోకవర్ధన్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతల గురించి ఆరా తీశారు. ఎన్నికల్లో ఎవరు గెలిచినా గ్రామాల్లో గొడవలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టా మన్నారు. రాజకీయ నాయకులు, ప్రజలు సం యమనం పాటించి శాంతిభద్రలకు సహకరిం చాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు నిబంధనలు అతిక్రమించరాదన్నారు. ఫలితాల అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ అంజనే యులు ఉన్నారు.



రెవెన్యూ కార్యాలయం ఆవరణ

దొనకొండ: మండలంలోని 18 పంచాయతీల్లో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగలేదని, ప్రజలు సహ కరించారని ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్ తెలిపారు. గెలుపు ఓటములు సమానంగా భావించి ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉన్నార ని, ఎలాంటి సంఘటనలు జరగలేదన్నారు. తమ సిబ్బందితో, స్పెషల్ ఫోర్స్‌తో ఉదయం నుంచి గ్రామాల్లో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజలు పోలీసు సిబ్బందికి సహకరిం చటంతో ఎస్ఐ అభినందించారు.

నిర్మానుష్యంగా రహదారులు



నిర్మానుష్యంగా ఉన్న గొట్లగట్టు బస్టాండ్

కొమరోలు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంద ర్భంగా మంగళవారం పోలీసు అధికారులు 144 సెక్షన్ విధించడంతో రహదారులన్నీ నిర్మానుష్యం గా మారాయి. స్థానిక ఎస్సై మధుసూదన్‌రావు, సిబ్బంది మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి నుంచే వ్యాపార సము దాయాలు, హోటళ్లు, రెస్టారెంట్లు మూసివేశారు. మంగళవారం బ్యాంక్‌లు, పోస్టాఫీసుల్లో ఖాతాదా రులు లేక వెలవెలబోయాయి. ఉద్యోగులు కూడా ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వీధులు నిర్మానుష్యం

కొనకనమిట్ల: ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మంగళవారం మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బం దోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ విధించడం, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉండటంతో ప్రజ లంతా ఇళ్లకే పరిమితమయ్యారు. డీఎస్పీ బాల సుందరరావు ఆధ్వర్యంలో మార్కాపురం, పొదిలి, తర్లుపాడు, కొనకనమిట్ల మండలాల్లో పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. కొనకనమిట్లలో ఎస్సై మాధవరావు అన్ని గ్రామాల్లో తమ సిబ్బందితో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రం మార్కా పురంతోపాటు అన్ని గ్రామాల్లో ముందుగానే దుకాణాలు మూసివేయించడంతో ప్రధాన రహ దారులతోపాటు వీధులన్నీ నిర్మానుష్యంగా మారాయి.



బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై మధుసూదన్‌రావు



కొనకనమిట్లలో పోలీసుల పర్యవేక్షణ



నిర్మానుష్యంగా ఉన్న వీజీఎన్ కాంప్లెక్స్



పట్టణంలో మూసి వేసిన దుకాణాలు